
3 లో

మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ

# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )


3 లో

ఖమ్మం జిల్లాలో "గోదావరి" పరవళ్లకు సిద్ధం


Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :154 | గురువారం 05 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695


## చంద్రబాబే కాదు.. జగన్ కూడా వెన్నుపోటు దారుడే

### : వైఎస్ షర్మిల సంచలన ట్వీట్

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కూటమి పాలన మొదలై నేటితో ఏడాది పూర్తయింది. దీంతో ఏడాది పాలనపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జూన్ 4: ఉన్మాద, అవినీతి, అరాచక పాలనకు గుణపాఠం చెప్పి, ఏడాది క్రితం ఇదే రోజు కూటమి పార్టీలకు పట్టం కడితే, ప్రజా విప్లవానికి, ఇచ్చిన తీర్పునకు వక్రభాష్యం చెప్పేలా ఉంది చంద్రబాబు ఏడాది పాలన. పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేశారు.


2 లో

## రెండు దశలలో కులగణన – మోదీ కేబినేట్ గ్రీన్ సిగ్నల్

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** రెండు దశల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకుంది కేంద్రం. ఈ మేరకు నేడు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.. వచ్చే ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుంచి తొలి దశ కుల గణన చేపట్టడానికి ప్లాన్ చేస్తుండగా.. 2027 మార్చి 1వ తేదీ నుంచి రెండో దశ కుల గణన చేయాలని సన్నాహాలు చేస్తున్నారు.


2 లో

## ఉనికి కోసమే కవిత లేఖ..


2 లో

### •టీ కప్పులో తుపాన్ లాంటిది వాళ్ల లొల్లి: మంత్రి పొన్నం

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని.. అందుకే ఆమె తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాసిందన్నారు. కవిత, బీఆర్ఎస్ పంచాయితీ టీకప్పులో తుపాన్ లాంటిదని ఎద్దేవా చేశారు. వాళ్ళ ఉనికి కోసం రాజకీయంగా దృష్టి మరల్చడానికి మాత్రమే కవిత లెటర్ రాసిందని ఆరోపించారు.

## అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొంగులేటి


2 లో

- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు - పారదర్శకంగా అమలయ్యే పథకం
- రూ. 22,500 కోట్లు కేటాయింపు - పేదల ఇంటి కలకు ప్రాధాన్యం
- పేదలకు ఉచిత విద్యుత్, గ్యాస్, ఆరోగ్యశ్రీతో పాటు ఇళ్లు కూడా
- ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది - మంత్రి హామీ

## ప్రజా సమస్యలపై ఎందాకైనా వెళ్తా

- సిటీలో నేటికీ వరద, డ్రైనేజీ సమస్యలు
- లోతట్టు ప్రాంతాల్లో పేదలకు నష్టం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎక్కడికైనా, ఎందాకైనా వెళ్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందినా అభి వృద్ధిలో మాత్రం చాలా వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షాలు వచ్చిన సందర్భంగా నగరం అతలాకు తలం అవుతోందని కామెంట్ చేశారు.


2 లో



## రాజకీయ దురుద్దేశంతోనే

# కేసీఆర్‌కు నోటీసులు

- కాళేశ్వరం కోసం పోరాటం తప్పదు : ఇందిరాపార్క్ వద్ద కవిత ధర్నా
- రేవంత్ ప్రభుత్వాన్ని బలంగా విమర్శించిన కవిత - జలవివాదంపై వ్యాఖ్యలు
- గోదావరి నీళ్లపై మౌనమేంటని రేవంత్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత
- కేసీఆర్ గుండె ధైర్యమే కాళేశ్వరం నిర్మాణానికి కారణం: కవిత

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా నోటీసులు ఇచ్చిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. తెలంగాణకు నీళ్లు, నిధులు తీసుకురావటం కేసీఆర్ చేసిన తప్పా అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బ్యారేజులు కాదని.. 21పంపు హౌస్‌లు, కాళేశ్వరంతో 35శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు. బుధవారం ఇందిరాపార్క్ వద్ద జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత ధర్నా నిర్వహించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులకు వ్యతిరేకంగా ఆమె ధర్నా చేశారు. అయితే ఈ ధర్నాకు బీఆర్ఎస్ నేతలు దూరంగా ఉన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ ధర్నా జరగనుంది. ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు. మరోవైపు కేసీఆర్‌కు నోటీసులిస్తే.. పోరాటం చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్‌పై కవిత పరోక్ష విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు.

నీళ్లు ఇచ్చిన కేసీఆర్‌కు.. రేవంత్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడాన్ని సహించమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు చంద్రబాబు ఏపీకి గోదావరి జలాలను తరలించుకుపోతుంటే.. మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపమని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసే ధైర్యం రేవంత్‌రెడ్డికి లేదా అని నిలదీశారు. వెంటనే రేవంత్‌రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్, కేంద్రానికి లేఖ రాయాలని కోరారు. కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులు కట్టినప్పుడు చిన్న సమస్యలు సాధారణమేనని తెలిపారు. కుంగిన మేడిగడ్డ పిల్లర్‌కు రిపేర్ చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు.


ఏపీ సీఎం చంద్రబాబు మీద ఆధారపడి బీజేపీ.. కేంద్రంలో ప్రభుత్వాన్ని నడుపుతోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. అందుకే కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బనకచర్ల ప్రాజెక్ట్ గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ అయినా ఈ విషయంపై మాట్లాడాలని కోరారు.

2 లో

## సనాతన ధర్మంలో విడాకులే లేవు.. పవన్ కళ్యాణ్ ఎలా తీసుకున్నాడు: సీపీఐ నారాయణ


2 లో

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.. సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు పవన్ కళ్యాణ్ ఎలా తీసుకుంటాడని అన్నారు. సనాతన ధర్మాన్ని సమర్దించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలని అన్నారు. పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం క్రూరమైనది, అరాచకమైనది, ఎవరు దాన్ని సమర్థించినా వాళ్ళను అరెస్ట్ చేయాలంటూ సంచలన డిమాండ్ చేశారు నారాయణ.


2 లో

## జూలై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీ ఖరారయ్యింది. జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు జరగనున్నట్లు పార్లమెంట్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ కిరణ్ రిజీజు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై చర్చిస్తామని వెల్లడించారు.

## రాహుల్ గాంధీ ఆపరేషన్ సిందూర్‌ని వ్యతిరేకించలేదు..


2 లో

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** పెహాల్గాంలో 27 మంది భారతీయులను చంపిన దుర్మార్గం చర్యపై ప్రతి భారతీయుడు చాలా సీరియస్ గా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు అన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలు, ప్రధాని మోడీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. ఆ తర్వాత 9 ఉగ్రవాద స్థావరాల మీద ఆపరేషన్ సిందూర్ చేయడం జరిగిందన్నారు.


2 లో

### సీఎం రేవంత్ నిర్లక్ష్యంతో

# రాష్ట్రానికి అరిష్టం

### : మాజీ మంత్రి హరీశ్ రావు

- ఎర్రగడ్డ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్: 70 మందికి అస్వస్థత, హరీష్ రావు ఆగ్రహం
- వేములవాడలో కోడెల మరణం పై స్పందించని ప్రభుత్వం
- మాకు బాధ్యత ఇవ్వండి, కోడెలను కాపాడతాం
- రైతు బంధు డబ్బులు వెంటనే విడుదల చేయాలి

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రానికి అరిష్టం జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం, ఎర్రగడ్డ మానసిక వైద్యాలయంలో రోగులకు అన్నం పెట్టలేని దుస్థితి నెలకొందని ఆరోపించారు

## సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ..


2 లో

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. లేఖలో ఇలా రాసుకొచ్చారు. చార్మినార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన వినాశకరమైన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మన నగరాన్ని కలచివేసింది. మృతుల కుటుంబానికి ఊహించలేని దుఃఖాన్ని కలిగించింది. బాధితులకు పరిపాలన సాధ్యమైనంత మద్దతు అందించాల్సిన సమయంలో విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వారిపట్ల అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించాడు.

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్



# రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు: ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

రైతులు, జాగృతి తరుపున మాట్లాడాలని ఈటలకు విజ్ఞప్తి చేశారు. నోరు కట్టేసుకుని అపవాదు తెచ్చుకోవద్దని ఈటల రాజేందర్‌ను కోరారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఈటల రాజేందర్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కోరారు. గోదావరిలో వెయ్యి టీఎంసీల నీళ్లు వచ్చేవరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు.

హైదరాబాద్‌కు శాశ్వతంగా నీటి అవసరాలు తీరుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడించారు. కేసీఆర్‌ది గట్టి గుండె కాబట్టే.. కాళేశ్వరం కట్టారని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ కలలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు కట్టలేదని ఎద్దేవా చేశారు. ప్రాణహిత చేవెళ్ల పేరుతో.. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16టీఎంసీలు మాత్రమే తెలంగాణకు కేటాయించారని వివరించారు. కేసీఆర్ ..141 టీఎంసీలు తెలంగాణకు నిల్వ ఉండాలని కాళేశ్వరం కట్టారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారని విమర్శించారు. పర్మిషన్ ఉన్నప్పటికీ.. జాగృతి ధర్నాకు పోలీసులు ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ప్రశ్నించారు. బైండోవర్ పేరుతో అరెస్టులు చేయటాన్ని ఆపాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు.

## ఉనికి కోసమే కవిత లేఖ.. టీ కప్పులో తుపాన్ లాంటిది వాళ్ల లొల్లి: మంత్రి పొన్నం

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం గాంధీభవన్?లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని.. అందుకే ఆమె తన తండ్రి కేసీఆర్?కు లేఖ రాసిందన్నారు. కవిత, బీఆర్ఎస్ పంచాయితీ టీకప్పులో తుపాన్ లాంటిదని ఎద్దేవా చేశారు. వాళ్ళ ఉనికి కోసం రాజకీయంగా దృష్టి మరల్చడానికి మాత్రమే కవిత లెటర్ రాసిందని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలను జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని స్వతంత్ర కమిషన్ విచారిస్తున్నదని.. కమిషన్ పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పేరుతో నీళ్లు ఇస్తే పర్వాలేదు కానీ.. నీళ్ల పేరుతో బీఆర్ఎస్ నేతలు కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తరుపున ప్రజల సమస్యలు విని పరిష్కారించేందుకు గతంలో గాంధీ భవన్?లో ముఖాముఖి జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని బుధవారం నుంచి పునః ప్రారంభిస్తున్నామని తెలిపారు.

ప్రజాపాలన కావాలని కోరుకున్న ప్రతి కామన్ మెన్?కు గాంధీ భవన్ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఇక్కడ వచ్చిన అప్లికేషన్లను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పరిష్కారిస్తామన్నారు. మంత్రులను కల్వడానికి ఇబ్బంది కలగొచ్చు కానీ తల్లి లాంటి గాంధీ భవన్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. గ్రీన్ చానల్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లులేని ఊరు, హనుమంతుని గుడి లేని గ్రామం లేదన్నారు. హైదరాబాద్?లో లక్ష రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యల్లోకి నెట్టిన వారు ఇప్పుడు మనల్ని విమర్శిస్తున్నారని బీఆర్ఎస్?పై ఫైర్ అయ్యారు.

## జూలై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సిందూర్ పై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పెట్టాలని గత కొన్ని రోజులు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తోంది.

ఈ సారి పార్లమెంట్ సమావేశాలు వాడివేడిగా జరగనున్నాయి. పహల్గామ్ టెర్రర్ అటాక్ కు బదులుగా పాకిస్తాన్ పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు ఇప్పటికే పలు సందేహాలు లేవనెత్తాయి. బీజేపీ ఆపరేషన్ సిందూర్ ను రాజకీయంగా వాడుకుంటోందని విమర్శిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ లో భారత యుద్ధ విమానాలు ఎన్ని ధ్వంసం అయ్యాయో చెప్పాలని ప్రశ్నిస్తున్నాయి. అమెరికాకు తలొగ్గే కేంద్రం ఆపరేషన్ సిందూర్ ను నిలిపివేసిందని చెబుతున్నాయి.

## రాహుల్ గాంధీ ఆపరేషన్ సిందూర్‌ని వ్యతిరేకించలేదు..




**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** పెహాల్గాంలో 27 మంది భారతీయులను చంపిన దుర్మార్గం చర్యపై ప్రతి భారతీయుడు చాలా సీరియస్ గా ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంతరావు అన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలు, ప్రధాని మోడీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. ఆ తర్వాత 9 ఉగ్రవాద స్థావరాల మీద ఆపరేషన్ సిందూర్ చేయడం జరిగిందన్నారు. అమెరికా ప్రెసిడెంట్ మోడీని లొంగిపో అన్నారని.. అమెరికా ఒత్తిడి కి లొంగి ఆపరేషన్ సింధూర్ ఆపేశారని ఆరోపించారు. భారత దేశానికి చెందిన ఏ విషయంలో అయినా క్రెడిట్ మన దేశానికే రావాలని.. అమెరికా కి కాదన్నారు. తమకు భారత రక్షణ దళాల మీద అత్యంత గౌరవం ఉందని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ కేవలం మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి లొంగి యుద్ధాన్ని ఆపేశారు అని అన్నట్లు హనుమంతరావు వెల్లడించారు. ఆయన ఎక్కడ కూడా ఆపరేషన్ సిందూర్ ని వ్యతిరేకించలేదని తెలిపారు. ఆర్మీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినపుడు ఏం చేయలేకపోయారన్నారు. ఇపుడు మీ తప్పుకి రాహుల్ గాంధీని ఏజెంట్ అనడం మీ వైఫల్యమని మండిపడ్డారు. అసలు ఈ దేశనికి స్వాతంత్ర్యం తెచ్చిందే గాంధీ ఫ్యామిలీ%ఔ% ఆ కుటుంబం దేశం కోసం త్యాగాలు చేసిందన్నారు. రాహుల్ గాంధీని అవమానిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ..

మొదటి పేజీ తరువాయి





ఆ అధికారి ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నుంచి రూ .2.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతే కాకుండా.. ఇంట్లోని ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. ఆ అధికారి ఆమె ఫోన్‌ను లాక్కొని బెదిరింపులకు దిగాడు. ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం.. ఇటువంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రజా సేవా నైతికతను ఉల్లంఘించడం. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ యంత్రాంగానికి చెడ్డపేరు తెస్తాయి. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి దర్యాప్తు జరిగే వరకు సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి..సంఘటనపై ఉన్నత స్థాయి విచారణను ప్రారంభించండి. అధికారిపై చట్టపరమైన, క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చూసుకోండి. బాధిత కుటుంబానికి అవసరమైన రక్షణ, మద్దతు అందించాలని రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# చంద్రబాబే కాదు.. జగన్ కూడా వెన్నుపోటు దారుడే: వైఎస్ షర్మిల సంచలన ట్వీట్

మొదటి పేజీ తరువాయి

గాడిన పెడుతున్నాం అని చెవుల్లో క్యాలీఫ్లవర్లు పెట్టారు. సూపర్ సిక్స్ హామీలను గాలి కొదిలేశారు. అప్పుల సాకు చూపి అభివృద్ధిని అటకెక్కించారు. నిధులు లేవని ప్రజా సంక్షేమానికి పంగనామాలు పెట్టారు. కరెంటు బిల్లుల పేరిట జనాల జేబులకు చిల్లులు పెట్టారు. విభజన హామీలకు దిక్కులేదు. ప్రత్యేక హెూదా అడగలేదు. పోలవరం ఎత్తు తగ్గించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుంటే కనీసం నోరు విప్పలేదు. అన్యాయమని ప్రశ్నించలేదు.

విశాఖ స్టీల్ ప్లాంటును ఉద్ధరిస్తామని చెప్పి, 4 వేల మంది కార్మికుల ఉద్యోగాలు తొలగించారు. వక్ఫ్ బిల్లుకు మద్దతు పలికి ముస్లింలకు తీరని అన్యాయం చేశారు. ఇవాళ ప్రజా తీర్పు దినం కాదు.. "ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం". నమ్మకం పేరుతో మోడీ , చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలను వంచించిన దినం. ఇక వైసీపీ నిర్వహించే "వెన్నుపోటు"దినానికి అర్థమే లేదు. రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని, వెన్నుపోటు అనే పదానికి పేటెంట్ రైట్స్, బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్ర ప్రజలకు అంతా తెలుసు. ఏడాది కాలంగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా చంద్రబాబు వెన్నుపోటు పొడుస్తుంటే, అరచేతిలో మళ్ళీ వైకుంఠం చూపిస్తుంటే, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెప్తుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా, ప్రతిపక్ష హెూదా కావాలని, ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి మారం చేసిన వైసీపీ అధినేత జగన్ కూడా వెన్నుపోటు దారుడే.ప్రజా సమస్యల మీద మీకు చిత్తశుద్ధి ఉంటే, లిక్కర్ స్కాం ఆద్యుడు మీరే అని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్ లైన్‌లో కాకుండా క్యాష్ పద్ధతిలో లిక్కర్ సొమ్ము గురించి అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధం అని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేస్తుంటే దొంగే దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ప్రజా సమస్యలపై ఎందాకైనా వెళ్తా



**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎక్కడికైనా, ఎందాకైనా వెళ్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందినా అభి వృద్ధిలో మాత్రం చాలా వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షాలు వచ్చిన సందర్భంగా నగరం అతలాకు తలం అవుతోందని కామెంట్ చేశారు.

డ్రైనేజ్ సిస్టమ్ సరిగా లేక నాలాలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని, దీంతో నిరుపేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 100 శాతం మురుగునీటిని శుద్ధి చేయాలనే లక్ష్యంతో ఎస్టీపీలను ఏర్పాటు చేసినా అవి సక్రమంగా పని చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర శివార్లలో నిరుపేదల కోసం డబుల్ బెడ్రూంలను నిర్మించా రని, అయితే మౌలిక వసతులు కల్పించలే దని, వెంటనే ఆ పనులను ప్రారంభించా లని ఈటల డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ నిర్లక్ష్యంతో రాష్ట్రానికి అరిష్టం: మాజీ మంత్రి హరీశ్ రావు



**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రానికి అరిష్టం జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం, ఎర్రగడ్డ మానసిక వైద్యాలయంలో రోగులకు అన్నం పెట్టలేని దుస్థితి నెలకొందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నమే తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని కూడా చేయడం లేదని ఫైర్ అయ్యారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో హరీశ్ మీడియాతో మాట్లాడారు.

'రేవంత్ రెడ్డి అబద్ధాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాడు. దేవుళ్ల మీద ఓట్లు వేసి మరీ.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి ప్రజల్ని మోసం చేశారు. ఎములాడ రాజన్న గుడిలో రోజూ కోడెలు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదు. మానసిక పరిస్థితి బాగాలేక దవాఖానాలో చేరిన వారికి సరైన భోజనం పెట్టలేని పరిస్థితిలో ఉన్నరు. వడ్ల కుప్పల మీద రైతుల ఊపిరి ఆగిపోతుంటే, ఈ ప్రభుత్వం అందాల పోటీలపై శ్రద్ధ పెట్టింది. 40 వేల కోట్ల రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదు.

పంటలు కోతకొచ్చి అమ్ముకున్నా ఇప్పటివరకు రైతులకు యాసంగి రైతుబంధు రాలేదు. కొత్త రేషన్ కార్డులు ఇస్తానని చెప్పి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదు. ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు. కాంగ్రెస్ పాలనంతా ఆగమాగం. ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ నాయకులు సొంత ఆదాయం మీద దృష్టి పెడుతున్నారు తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలి. రైతులకు బాకీ పడ్డ మూడు పంటల 18 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలి 'అని డిమాండ్ చేశారు.

# సనాతన ధర్మంలో విడాకులే లేవు.. పవన్ కళ్యాణ్ ఎలా తీసుకున్నాడు: సీపీఐ నారాయణ

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ.. సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు పవన్ కళ్యాణ్ ఎలా తీసుకుంటాడని అన్నారు. సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలని అన్నారు. పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం క్రూరమైనది, అరాచకమైనది, ఎవరు దాన్ని సమర్థించినా వాళ్ళను అరెస్ట్ చేయాలంటూ సంచలన డిమాండ్ చేశారు నారాయణ.

సనాతన ధర్మంలో ఒకసారి పెళ్ళైన తర్వాత భర్త ఎంత వేధించినా.. జీవితాంతం అతనితోనే కాపురం చేయాలని.. చివరికి భర్త చనిపోతే అదే చితిమీద భార్యను కూడా తగలబెట్టడం సనాతన ధర్మం సారాంశమని అన్నారు నారాయణ. సనాతన ధర్మంలో విడాకుల ప్రస్తావన లేనప్పుడు పవన్ కళ్యాణ్ ఎలా విడాకులు తీసుకున్నారని మాత్రమే తానూ ప్రశ్నించానని.. పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్ల ప్రస్తావన తేలేదని అన్నారు నారాయణ.

సనాతన ధర్మాన్ని విమర్శించే వారిపై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలంటున్నారని.. కానీ ఆ ధర్మాన్ని సమర్థించే వారిని శిక్షించాలని అన్నారు నారాయణ. నారాయణ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు నారాయణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని.. నారాయణను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొంగులేటి

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు.రూ. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు.

ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు.

## రెండు దశలలో కులగణన - మోదీ కేబినేట్ గ్రీన్ సిగ్నల్

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** రెండు దశల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకుంది కేంద్రం. ఈ మేరకు నేడు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.. వచ్చే ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుంచి తొలి దశ కుల గణన చేపట్టడానికి ప్లాన్ చేస్తుండగా.. 2027 మార్చి 1వ తేదీ నుంచి రెండో దశ కుల గణన చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. ఇక, తొలి దశలో ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, లడాఖ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కుల గణన చేయబోతున్నామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. కాగా, రాబోయే జనాభా గణన, కుల గణనను పారదర్శక పద్ధతిలో నిర్వహిస్తామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అయితే, దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలనే డిమాండ్‌ను కాంగ్రెస్, ఇండియా కూటమితో పాటు పలు ప్రాంతీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ఇటీవల, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు కుల గణన సర్వేను నిర్వహించాయి. అయితే, కర్ణాటకలో ఈ సర్వేపై వొక్కలిగ,లింగాయత్ వర్గాలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఈ సర్వేలో న్యాయమైన ప్రాతినిధ్యం లేదని వారు ఆరోపించారు. అయితే, వాస్తవానికి ఏప్రిల్ 2020లో ప్రారంభం కావాల్సిన జాతీయ జనాభా గణన కరోనా మహమ్మారి కారణంగా వాయిదా పడింది. అప్పుడు ఈ జనగణన సర్వే చేసి ఉంటే, తుది నివేదిక 2021 నాటికి వెలువడేది.



# బెంగళూరు తొక్కిసలాటపై కర్ణాటక సీఎం ఎమోషనల్ ట్వీట్.. పది లక్షల పరిహారం

**న్యూస్ డెస్క్,04 జూన్ (కెరటం న్యూస్):** 18 ఏళ్ల తర్వాత ఆర్సీబీ జట్టు కల నెరవేరిన వేళ ఆ జట్టును విషాదం వెంటాడింది. బెంగళూరులో ఆర్సీబీ గెలుపు సంబరాలకు వెళ్లిన అభిమానుల్లో 11 మంది తొక్కిసలాటలో చనిపోయారు. సుమారు 50 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. చిన స్వామి స్టేడియం దగ్గర ఈ తొక్కిసలాట దుర్ఘటన జరిగింది. కర్ణాటక ప్రభుత్వం చనిపోయిన వారి కుటుంబాలకు పది లక్షల పరిహారం ప్రకటించింది. ఈ తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత హృదయ విదారక ఘటన అని, ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఈ దుర్ఘటనపై 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఈ వార్త తనను షాక్ కు గురిచేసిందని, ఐపీఎల్ కప్ గెలిచిన ఆనందం ఈ దుర్ఘటనతో చెదిరిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి



చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు. చిన స్వామి స్టేడియానికి అంచనాలకు మించి అభిమానులు రావడం వల్లే ఇలా జరిగిందని, ప్రేమాభిమానాల కంటే ప్రాణాలు ముఖ్యమని.. అన్నింటి కంటే ముందు మన భద్రతకు ఇంపార్టెన్స్ ఇవ్వాలని ఆయన ట్వీట్‌లో హితవు పలికారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ తొక్కిసలాటపై కర్ణాటక ప్రజలకు క్షమాపణ చెప్పారు. అదుపు చేయలేనంత మంది అభిమానులు వచ్చారని, పోలీసులు అప్పటికీ పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారని డీకే మీడియాకు తెలిపారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయోత్సవ ర్యాలీలో విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. చిన స్వామి స్టేడియానికి ఆర్సీబీ అభిమానులు పోటెత్తారు. అభిమానులను కంట్రోల్ చేయడానికి పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ క్రమంలో.. వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు లాఠీ దెబ్బల నుంచి తప్పించుకోవడానికి పరుగులు తీశారు. పెద్ద తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 11 మంది చనిపోయారు.

చిన స్వామి స్టేడియం 18, 19, 20వ నంబర్ గేట్లు ఓపెన్ చేయడంతో అభిమానులు దూసుకొచ్చారు. అక్కడి నుంచి ఆర్సీబీ టీం స్టేడియంలోకి వస్తున్నారని తెలిసి.. 12వ నెంబర్ గేట్ దగ్గరకు అభిమానులు పరిగెత్తుకుంటూ వెళ్లారు. భారీ తొక్కిసలాట జరిగింది. పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. పరిమిత సంఖ్యలో పాసులు ఇవ్వడం, పాసులతో సంబంధం లేకుండా స్టేడియంలోకి అభిమానులు చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయడంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాట ఆర్సీబీ అభిమానుల ఆనందాన్ని ఆవిరి చేసింది.

# కార్మిక వర్గానికి ఉరితాళ్లుగా లేబర్ కోడ్ లు




**ఖమ్మం బ్యూరో,04 జూన్ (కెరటం న్యూస్):** భారతదేశ కార్మికవర్గ హక్కుల రక్షణకు ప్రయోజనకరంగా ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి,కేంద్ర ప్రభుత్వం భారత కార్మిక వర్గానికి ఉరి తాళ్ళుగా మార్చిందని,నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికవర్గం సంపూర్ణంగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వినాశకర విధానాలను త్రిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జె.రమేష్ పిలుపునిచ్చారు.

జులై 21,22వ తేదీలలో ఖమ్మంలో జరుగనున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

మంగళవారం భద్రాచలం లోని అయినాల రాంబాబు ప్రాంగణం(బండారు చంద్రావు స్మారక భవనం)లో బాణాల రాంబాబు అధ్యక్షతన జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం)ఖమ్మం రీజియన్ నాలుగవ మహాసభలో ఎ.జె.రమేష్ ప్రారంభోపన్యాసం చేశారు. మహాసభల ప్రారంభ సూచికగా రీజియన్ అధ్యక్షులు బాణాల రాంబాబు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాసభకు ముందు భద్రాచలం బస్ స్టేషన్ నుండి బండారు చంద్రావు స్మారక భవన్ వరకు ఆర్టీసి కార్మిక ప్రదర్శన జరిగింది. మహాసభలో రీజియన్ కోశాధికారి పర్వీన సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి మృతులకు నివాళులర్పించారు.

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు ప్రసంగిస్తూ, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం రీజియన్ 4వ మహాసభలో మొత్తం 23 మంది కార్యవర్గ సభ్యులతో అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి, ప్రచార కార్యదర్శి తో పాటు పదిమంది ఉపాధ్యక్షులు, 9 మంది సహాయ కార్యదర్శిలతో నూతన కమిటి ఏకగ్రీవంగాఎన్నిక జరిగింది.

నూతన రీజియన్ కమిటీ అధ్యక్షులుగా గుండు మాధవరావు, కార్యదర్శిగా పిట్టల సుధాకర్, కోశాధికారి గా పగిళ్లపల్లి నరసింహారావు, ప్రచార కార్యదర్శిగా తోకల బాబు లతో కూడిన కార్యవర్గం ప్రతినిధుల కరతాళ ధ్వనులు, హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన సహాయ కార్యదర్శి కురవటి ప్రతాప్ వందన సమర్పణ తో ముగిసిన ఈ మహాసభలో పూర్వ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎన్.రెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎంవిఎస్ఎస్ నారాయణ, భద్రాచలం డిపో పూర్వ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి పి.వెంకట్రావు, పూర్వ జిల్లా నాయకులు ముత్తయ్య లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ డిపో నాయకులు వేము జాకబ్,యాసా నాగేశ్వరరావు, తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డి, చింతలచెరువు వెంకటకృష్ణారెడ్డి, ఎస్ రమాదేవి, కేసా కిరణ్ ప్రసాద్, భూక్య బాలకృష్ణ, డిఎన్ తాతోలు దుర్గాచారి, తాటి సుధాకర్, శామ్యూల్, జిల్లేపల్లి ఉపేంద్రాచారి, వి.రమేష్,శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ షాపు ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం బ్యూరో,04 జూన్ (కెరటం న్యూస్):** రేషన్ షాపుల్లో స్టాక్ నిల్వలు ప్రదర్శించాలని, కార్డుదారులకు సమయానికి సన్న బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, స్థానిక జూబ్లీపురా లోని రేషన్ షాపు ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రేషన్ షాపులో నిల్వ, ఈ-పాస్ మిషన్, తూకం మిషన్లను తనిఖీ చేశారు. తూకంలో తేడాలు రావద్దని తెలిపారు. స్టాకు వివరాలు ప్రదర్శించాలని, నిర్ణీత సమయంలో షాపు తెరచివుంచాలని, రేషన్ పంపిణీ లో కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం



**ఖమ్మం/ముదిగొండ,04 జూన్ (కెరటం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చ న్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుం దన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

### పథకం అమలులో అలసత్వం తగదు

### సంబంధిత అధికారులతో పర్యావేక్షణ జరపండి

### డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు



**ఖమ్మం కలెక్టరేట్,04 జూన్ (కెరటం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపురాకపోవడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ.1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్ధపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సింహారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్విఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో కృత్రిమ మేధస్సు పై అవగాహనా సదస్సు



**ఖమ్మం ఎడ్యుకేషన్,04 జూన్ (కెరటం న్యూస్):** కృత్రిమ మేధ ప్రపంచ గతిని మార్చగలదని యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా? ఎ. దామోధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా? దామోధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యమ్ఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ మరియు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు.

ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ ఎడ్ల దామోధర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టను పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను మరియు సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డా. ఎ. దామోధర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా. స్ఫూర్తి, అశ్విని, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి

**ఖమ్మం రూరల్,04 జూన్ (కెరటం న్యూస్):** పేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేటలో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దారేడు నుంచి కోటపాడు వరకు రూ. 4 కోట్ల 90 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, దారేడు నుంచి కోయచిలకకు రూ. 3 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్డు మంజూరు చేశామని అన్నారు. దారెడు గ్రామానికి మొత్తం రూ. 8 కోట్ల రూపాయలతో రెండు రోడ్లను ఇందిరమ్మ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

మద్దివారి గూడెం నుండి పోలిశెట్టి గూడెం వరకు రూ. 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న 2 కిలో మీటర్ల బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, వారం రోజులలో పనులు ప్రారంభం అవుతాయని, నాణ్యతతో కూడిన పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అన్నారు.

తీర్థాల నుండి మద్దివారిగూడెం వరకు రూ. 4 కోట్ల 29 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు రూ. 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న సదస్సును జయప్రదం చేయండి



**ఖమ్మం బ్యూరో,04 జూన్ (కెరటం న్యూస్):** ఖానాపురం హవేలీ పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో పొదకంటి రాంబాబు అధ్యక్షతన జూన్ 10 న జరుగు బీసీల రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సు జయప్రదం కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుల జనగణన నిర్వహించి బీసీల 42 శాతం ఉన్నారని ప్రకటించటం జరిగినది.. దాన్ని చట్టబద్ధ చేయటంలో నత్త నడక నడవడమే కాక ఇది కేంద్ర ప్రభుత్వం పని అని చేతులు దులుపుకునే ప్రయత్నం చేయబోతుంది. కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీలను మోసం చేసే దిశగా ప్రయాణిస్తున్నారు. కనుక బీసీ సమాజం ఐక్యమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు బీసీ సమాజాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత బీసీ నాయకత్వం పై ఉన్నది. బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను గారు మాట్లాడుతూ వి.పి సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిన మండల కమిషన్ ఉద్యమం ఇంకా మన కళ్ళముందే కనబడుతుంది రెండు శాతం బీసీలకు రిజర్వేషన్ పెరిగితే ఈ అగ్రకుల పార్టీలు ఎంత దుర్మార్గంగా వ్యవరించాయో ఈ బీసీ సమాజం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ఆనాటి వ్యతిరేకులే మళ్లీ బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తాము అంటే దాని వెనక ఎంతో రాజకీయ కుట్రా దాగే ఉంది.. బీసీ సమాజాన్ని కాస్తంత నిద్రపుచ్చటం తప్ప రిజర్వేషన్ కల్పించే సిద్ధ శుద్ధి ఈ ఆధిపత్య కులాల పార్టీలకు ఉండదు. తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం నాయకులు కురాకుల నాగభూషణం మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని లేనియెడల బహుజన సమాజం ఆక్రోసానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గురికావలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగన్నమైన లక్ష్మణ్, పులి అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు టీవీ రాజు, తెలంగాణ యాదవ సంఘం జిల్లా నాయకులు భారీమలుసూర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బద్రనాయక్, మున్నూరు కాపు జిల్లా నాయకులు నాసరయ్య, తదిరులు పాల్గొన్నారు.

# మీలో ఒకడిని నాకో ప్లేస్ ఇవ్వండి నేనూ ఆడతా..!

## కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి ఆటవిడుపు

## విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి

## ఆటతో పాటు క్రీడాకారులతో మాటముచ్చట





**ఖమ్మం (కూసుమంచి),04 జూన్ (కెరటం న్యూస్):** ఏంటి పిల్లలు.. వాలీబాల్ ఆడుతున్నట్టున్నారు.. నాకో ప్లేస్ ఇవ్వండి.. నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్యలోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని. విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

# బీమా చెక్కు అందజేసిన సొసైటీ చైర్మన్ శేఖర్ రెడ్డి



**చింతకాని,04 జూన్ (కెరటం న్యూస్):** చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో సొసైటీలో సభ్యత్వం కలిగిన కోమట్లగూడెం గ్రామానికి చెందిన రైతు పల్లపు వెంకయ్య గతంలో అనారోగ్యం కారణంగా మరణించారు. ఆ రైతుకు సంబంధించి వచ్చిన రూ.50000:00 (యాభై వేలు) ల జీవితభీమా చెక్ సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి ద్వారా రైతు కి చెందిన కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మార్గాని శ్రీనివాసరావు,కోమట్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, రైతులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శౌరా...మహితా రెడ్డి

## ఖమ్మం బాలిక అరుదైన రికార్డు





**ఖమ్మం టౌన్,04 జూన్ (కెరటం న్యూస్):** ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్డు నందు భవిష్య ఆర్ట్ క్లాసెస్ నిర్వాహకురాలు బండి మహితా రెడ్డి 5 గంటలకు గాను 4.50 నిమిషాల వ్యవధిలో 30 చిత్రపటాలను చిత్రించి అరుదైన ఘనతను సాధించేందుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి సమర్పించారు. ఈ రికార్డుని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అంగీకరించారు. ఖమ్మానికి చెందిన బండి మహిత ఈ యొక్క విషయాన్ని సాధించడం పట్ల భవిష్య మెడికల్ అకాడమీ చైర్మన్ బండి రాంరెడ్డి అభినందనలు తెలిపారు

# అంతర పంటలతో పామాయిల్ సాగు లాభం

## ఉద్యాన,పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎం వీ మధుసూదన్



**ఖమ్మం బ్యూరో,04 జూన్ (కెరటం న్యూస్):** అంతర పంటలతో పామ్ ఆయిల్ సాగు లాభదాయకం పామ్ ఆయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలు సాగు చేసుకోవత్తునని ఒకేసారి నాలుగు రకాల ఆదాయాలను పొందవచ్చునని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూదన్ తెలిపారు.రఘునాధపాలెం మండలం, బాలపేట గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధ కిషోర్ పామ్ ఆయిల్ తోటలో నిర్వహించిన రైతుల ముఖాముఖీ సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో మానుకోండ రాధ కిషోర్ మాట్లాడుతూ, పామ్ ఆయిల్ సాగు అనుభవాలను వివరిస్తూ, వ్యవసాయ పంటలతో పోలిస్తే పామ్ ఆయిల్ పంట ద్వారనే అధిక లాభాలు పొందవచ్చునని వివరించారు. రైతులతో వారి యొక్క అనుభవాలను, పామ్ ఆయిల్ సాగు ఎందుకు వేయ్యాలి, ఇతర పంటలతో పోలిస్తే వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి కొంగర వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పథకాలను, రైతులకు పామ్ ఆయిల్ పంట ద్వార వచ్చే లాభాలను వివరించారు. అంతర పంటలుగా వక్క, కోకో పంటల గురించి సతుపల్లి అభ్యుదయ వక్క రైతు సయ్యాద్ భాజీ వివరిస్తూ, వక్కతో ఇతర ఉత్పత్తులను వాటి లాభాలను వివరించారు. ఉద్యాన అధికారి నగేష్, గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు రామ కృష్ణ, చంద్ర శేఖర్ మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన సమ్మర్ టేబుల్ టెన్నిస్ శిక్షణ



**ఖమ్మం స్పోర్ట్స్,04 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో గత 40 రోజులుగా జరుగుతున్న సమ్మర్ శిక్షణ కేంద్రం నందు టేబుల్ టెన్నిస్ శిక్షణనిన్న ముగిసింది రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సమ్మర్ క్యాంప్ నిర్వహించిన చిన్నారులకు పోటీ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి గారి నేతృత్వంలో నిన్న చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి గారు మాట్లాడుతూ చిన్నారులందరూ సమ్మర్ వరకే నిమిత్తం కాకుండా నిత్య క్రీడా సాధన చేసి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పేర్కొన్నారు కార్యక్రమంలో అతిథులుగా కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి విరించి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కిరణ్ గారు, మీనాక్షి హాస్పిటల్స్ అధినేత కె దివ్యశ్రీ, బండి చరణ్, శ్రీమతి నీరజ, రంగా, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు లు అనేం రాజేష్, మజాహార్, సాయి శివ, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయకుమార్ విజేతలను అభినందించారు విజేతలకు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి మరియు కోచ్ సాంబ మూర్తి విజేతలను తల్లిదండ్రులను అభినందించారు.

# చిన్న స్వామి స్టేడియం దుర్ఘటన బాధాకరం

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో,04 జూన్ (కెరటం న్యూస్):** బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో 11మంది తమ నిండు ప్రాణాలు కోల్పోవడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఐపీఎల్ ఫైనల్ మ్యాచులో రాయల్ ఛాలెంజ్ బెంగుళూరు (ఆర్సీబీ)జట్టు విజయం సాధించిన సందర్భంగా ర్యాలీ తీస్తుండగా తొక్కిసలాట చోటు చేసుకోవడం, భద్రతా సిబ్బంది క్రికెట్ అభిమానులను అదుపు చేయలేకపోవడంతో 11మంది మృత్యువాత పడడం దురదృష్టకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తొక్కిసలాటలో గాయపడిన వారికి సత్వరమే మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

